క్లుప్తంగా

అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన జగనన్న



వైఎస్సార్ సీపీలో చేరిన నాయకులతో తాటిపర్తి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని, 5 సంవత్సరాల తన పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరిచారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. గురువారం స్థానిక తన క్యాంప్ కార్యాలయంలో పుల్లలచెరువు మండలం ఐటీ వరానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలన చూసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, ఓసీ వర్గాలకు చెందిన ప్రజలు ఆకర్షితులయ్యారని, తిరిగి ఆయననే ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్న ఆకాంక్షతో ఉన్నారని చెప్పారు. వైఎస్సార్ సీపీలో చేరిన ఐటీ వరానికి చెందిన టీడీపీ కార్యకర్తలు జ్యోతి గాలయ్య, చిన్న కోటేశ్వరరావు, నూకతోటి జయరావులకు చంద్రశేఖర్‌లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వారితో పాటు ముటుకుల సొసైటీ డైరెక్టర్ ఆళ్ల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన 30 మంది వాహనాల్లో వచ్చి ఆయనకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జెడ్పీటీసీ వాగ్యా నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ మంద లాజర్, నాయకులు ఎం.కోటిరెడ్డి, ఆళ్ల బ్రహ్మారెడ్డి, ఎన్.చెన్నయ్య, ఎం.వెంకటేశ్వర్లు, జి.ఆంజనేయులు, ఎస్.పెద్ద సాంబయ్య, డి.రత్నాంజనేయులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సుబ్బయ్య

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ఆ పార్టీ మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య గురువారం ప్రారంభించారు. దర్శి రోడ్డులోని శ్రీనివాసనగర్ కాలనీలో పార్టీ కార్యాలయాన్ని నాయకులు, కార్యకర్తల సమక్షంలో ప్రారంభించారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ షేక్ సైదా, జేసీఎస్ మండల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ పోతిరెడ్డి నాగిరెడ్డి, సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, నక్కా రామకృష్ణ, ఎంపీటీసీలు కానాల శివారెడ్డి, సొసైటీ మాజీ ప్రెసిడెంట్లు మర్రి సుబ్రహ్మణ్యం, ఊట్ల వెంకటేశ్వర్లు, మేరువ పిచ్చిరెడ్డి, గోగులమూడి లింగారెడ్డి, నాయకులు ఎన్వీ నాగిరెడ్డి, నారు శ్రీనివాసుల రెడ్డి, పెద్దయ్య, వెంకట నర్సిరెడ్డి, మౌలాలీ, రమేష్, గుంటక నాసరరెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణ, కృష్ణ, నరసింహ, జానీ, అమర్‌రెడ్డి, వీరగంధం కోటయ్య, ప్రతాపరెడ్డి, హుస్సేన్, రమణారెడ్డి, కోటిరెడ్డి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తున్న తాటిపర్తి



బోరును ప్రారంభిస్తున్న వెంకటరెడ్డి

పెద్దారవీడు: గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్య తీరుస్తున్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఏపీ ఇరిగేషన్ డైరెక్టర్, ఎంపీపీ దుగ్గెంపుడి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని ఎస్.కొత్తపల్లిలో నూతన బోరును ఆయన గురువారం ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్య తీర్చేందుకు సర్పంచ్ వెన్నా సంజీవరాణి సొంత నిధులతో గతంలో బోరు వేశారు. తాగునీటి సమస్య తీర్చాలని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజలు తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన తాటిపర్తి చంద్రశేఖర్ వెంటనే బోరు మోటార్, ప్యానల్ బోర్డు, పైపులు, కేబుల్ ఇప్పించారు. సర్పంచ్ బోరు సామగ్రి బిగించి తాగునీటి సమస్య తీర్చారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్నా శివకృష్ణారెడ్డి, ఇంజినీర్ అసిస్టెంట్ మురళీమోహన్‌రెడ్డి, వీఏ చిన్న, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, టి. వెంకటరెడ్డి, టి.మల్లయ్య, డి.వెంకటరెడ్డి, వెన్నా రవిశేఖరరెడ్డి, ఎస్. శివప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు పోలింగ్ బూత్‌ల కన్వీనర్ల సమావేశం

యర్రగొండపాలెం: పట్టణంలోని 18వ పోలింగ్ బూత్ నుంచి 35వ పోలింగ్ బూత్‌ల వరకు ఉన్న బూత్ కన్వీనర్ల సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తెలిపారు. స్థానిక మాచర్ల రోడ్డులోని తాటిపర్తి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొంటారని, ప్రజా ప్రతినిధులు, సచివాలయాల కన్వీనర్లు, ఆయా బూత్‌ల కన్వీనర్లు, కో కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

సిద్ధం సభను విజయవంతం చేయాలి

- వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి



సిద్ధం సభపై నాయకులతో చర్చిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, డాక్టర్ శివప్రసాదరెడ్డి

తాళ్లూరు (ముండ్లమూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల పదో తేదీ తలపెట్టిన సిద్ధం సభను వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. స్థానిక ఎంపీపీ కార్యాలయంలో గురువారం వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల పదో తేదీన బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తలపెట్టిన నాలుగో సిద్ధం సభకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను తరలించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మండల ఇన్‌చార్జ్ ఎం.నరసింహారెడ్డి నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారన్నారు. సమావేశంలో చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీలు ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డి, మంచాల ప్రియాంకనాగార్జునరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, తాళ్లూరు సర్పంచ్ చార్లెస్ సర్జన్, తాళ్లూరు 2 ఎంపీటీసీ ప్రభుదాసు, మాజీ ఎంపీపీలు పోశం మధుసూదనరెడ్డి, గోళ్లపాటి మోషే, కోటా రామిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు బుజ్జి, మండల కో ఆప్షన్ కరిముల్లా, మాజీ జెడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కొర్రపాటి విష్ణు, సొసైటీ మాజీ అధ్యక్షుడు పులి ప్రసాదరెడ్డి, జక్కుల రామకృష్ణ, పి.దేవదానం పాల్గొన్నారు.

జగనన్నకు అండగా నిలవాలి



వలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

రాచర్ల: రాబోయే ఎన్నికలు పేదలకు పెత్తందారులకు మధ్య జరుగుతున్నాయని, అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నకు ప్రజలు అండగా నిలవాలని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జునరెడ్డి కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న బీసీ భవనంలో వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా గ్రామ వలంటీర్లకు గురువారం పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నట్లు వెల్లడించారు. మండలంలో ఐదుగురికి సేవారత్న, 205 మందికి సేవా మిత్ర పురస్కారాలు ప్రదానం చేయడం గర్వంగా ఉందన్నారు. కరోనా సమయంలో అన్ని రకాల చికిత్సలతో పాటు టెస్టులు చేసి కరోనా వ్యాధిని కట్టడి చేయడమే కాకుండా ఉచిత వ్యాక్సిన్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతోందని కొనియాడారు. రాచర్ల సర్పంచ్ సగినాల రాయలమ్మ, జెడ్పీటీసీ పగడాల దేవి, శ్రీరంగం, వైస్ ఎంపీపీ ఎలీశమ్మ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి, సర్పంచులు సిరిగిరి రమేష్, పల్నాటి లతీఫ్, దేవదానం, మీనిగ నారాయణమ్మ, ఆదిలక్ష్మి, ఎంపీటీసీలు రవి, యేలం వెంకట రాజేశ్వరి, మండల కో ఆప్షన్ సభ్యుడు డాక్టర్ బాషా, ఎంపీడీవో వి.విజయలక్ష్మి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు సూర పాండురంగారెడ్డి, బిజ్జం వాణి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కలిసి పని చేసి శివన్నను గెలిపించుకుందాం..



పోలేపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకులతో రమణారెడ్డి

దొనకొండ: గ్రామాల్లోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసికట్టుగా పని చేసి 2024 సార్వత్రిక ఎన్నికల్లో దర్శి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి తెలిపారు. మండలంలోని పోలేపల్లి పరిధి రామిరెడ్డిపల్లి, పుచ్చకాయలపల్లి, కంభంవారిపల్లి, కందులవారిపల్లి, ఎస్సీపాలెంలో బుధవారం రాత్రి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రమణారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి సమస్య వచ్చినా సర్దుకుని వైఎస్సార్ సీపీ గెలుపునకు కృషి చేయాలన్నారు. గ్రామంలో రమణారెడ్డి పేరు పేరునా కార్యకర్తలు, నాయకులను పరిచయం చేసుకున్నారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి



ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

మార్కాపురం టౌన్: శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ఆలయ చైర్మన్ పెనుగొండ కేశవరావు పక్రొన్నారు. రెండోసారి చైర్మన్‌గా ఎన్నికైన ఆయన గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈఓ జి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలుగా గోపాలుని హరిహరరావు, గుంటక విజయలక్ష్మి, ఎస్.సురేంద్ర, ఎస్.వీరయ్య, పి.లక్ష్మి, ఎస్.లక్ష్మీదేవి, కె.సుబ్బమ్మ, కె.మహాలక్ష్మి, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఆలయ అర్చకులు అప్పనాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. నూతన పాలక మండలి సభ్యులను ఘనంగా సన్మానించారు.

వలంటీర్ల వ్యవస్థతో సుపరిపాలన



వలంటీర్లను సన్మానిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

తాళ్లూరు (ముండ్లమూరు): వలంటీర్ల వ్యవస్థతో అన్ని వర్గాల పేదలకు సుపరిపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక సచివాలయం వద్ద గురువారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ వలంటీర్లను సన్మానించారు. బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి వారి అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలూ కష్టపడుతూ వలంటీర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. వలంటీర్ల సంక్షేమమే లక్ష్యంగా తమ వంతు సాయంగా బూచేపల్లి వెంకాయమ్మ, సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా నియోజకవర్గంలోని ప్రతి వలంటీర్‌కు ఐదు లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక తనకి వచ్చే జీతం, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌గా వెంకాయమ్మకి వచ్చే జీతాన్ని కలిపి వలంటీర్ల అభివృద్ధికే ఖర్చు చేస్తామన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వానొచ్చినా.. వరదొచ్చినా.. కష్టం అయినా.. నష్టం అయినా కరోనా కష్ట కాలంలోనూ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించిన వలంటీర్ల సేవలు అభినందనీయమన్నారు. అనంతరం దోసకాయలపాడుకు చెందిన మెక్కమల్ల రవీంద్రరెడ్డి, లక్కవరానికి చెందిన గుంటూరు సంజీవకుమార్‌లను సేవా వజ్రలుగా సన్మానించారు. తుమ్మల పార్వతి, నుసుం శివకృష్ణరెడ్డి, తుపాకుల శ్రీకాంత్, బొగ్గుల అనూష, కైపు నాగతిరుమలను సేవారత్న అవార్డులతో సన్మానించారు.

రైతులకు చెక్కుల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మంజూరు చేసిన పది కోట్ల పది లక్షల నలభై వేల చెక్కును జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు వ్యవసాయాధికారి బి. ప్రసాదరావుతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 48,719 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ సున్నా వడ్డీ, రైతు భరోసా, పీఎం కిసాన్ నిధులు, అటవీ భూముల రైతులకు, కౌలు రైతులకు చెక్కులు పంపిణీ చేశారు.

138 మంది దళితులకు పట్టాల పంపిణీ

జగనన్న సంపూర్ణ దళిత భూహక్కు పథకం ద్వారా మండలంలోని కొర్రపాటివారిపాలెం, తాళ్లూరు గ్రామాలకు చెందిన 138 మంది దళితులకుగాను 81 ఎకరాల భూమికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్‌నాయక్‌తో కలిసి పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలను గజమాలతో సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ఇన్‌చార్జ్ మద్దిరెడ్డి నరసింహారెడ్డి, చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీలు ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంకనాగార్జునరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఐవీ సుబ్బారెడ్డి, మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు పాలెం నాగలక్ష్మి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, తాళ్లూరు సర్పంచ్ చార్లెస్ సర్జన్ పాల్గొన్నారు.

సహకార కేంద్ర బ్యాంకు శాఖ ప్రారంభం

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో గురువారం నూతన సహకార కేంద్ర బ్యాంకును ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు బ్యాంకు చేదోడుగా నిలుస్తుందని తెలిపారు. ఇతర బ్యాంకుల మాదిరిగానే రైతులకు తక్కువ వడ్డీకే వ్యవసాయ రుణాలు, గోల్డు లోన్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణరెడ్డి, పోటు గురవయ్య, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న వెదురు బొంగుల స్వాధీనం

గిద్దలూరు రూరల్: కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే రైలులో అక్రమంగా తరలిస్తున్న వెదురు బొంగులను గురువారం అటవీ శాఖ అధికారులు, ఆర్‌పీఎఫ్ సిబ్బంది కలిసి స్వాధీనం చేసుకున్నారు. దిగువమెట్ట నుంచి కొందరు అక్రమంగా వెదురు బొంగుల కట్టలను రైలు బోగీల్లో ప్రయాణికులకు ఇబ్బందికరంగా వేసుకుని తీసుకెళ్తుండగా అధికారులు గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వెదురు బొంగులను అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. ప్రయాణికులకు అసౌకర్యం కలిగించేలా ప్రవర్తించే ఇటువంటి చర్యలను అరికట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్‌పీఎఫ్ ఎస్సై పిచ్చిరెడ్డి తెలిపారు. దాడుల్లో అటవీశాఖ అధికారులు జమాల్, జె.శ్రీనివాసులు, ఆర్‌పీఎఫ్ సిబ్బంది శేషయ్య, మనిషా ఉన్నారు.

మూడు వరిగడ్డి వాములు దగ్ధం

మార్కాపురం: మార్కాపురం పట్టణ శివారులోని కొండారెడ్డి కాలనీలో గురువారం ఉదయం 3 గడ్డి వాములు అగ్నికి ఆహుతయ్యాయి. మార్కాపురం అగ్నిమాపక శాఖ సిబ్బంది హుటాహుటిన వెళ్లి మంటలను అదుపుచేశారు. 1.50 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు డి.కోటిరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందా? ఉద్దేశపూర్వకంగా ఎవరైనా చేశారా అనేది విచారణలో తేలాల్సి ఉంది.

రథం మరమ్మతులు ప్రారంభం



రథం వద్ద పూజలు చేస్తున్న అన్నా కృష్ణచైతన్య, ఆలయ కమిటీ సభ్యులు

పొదిలి రూరల్: పొదిలిలోని పార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. తొలి రోజు అంకురార్పణ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథం మరమ్మతు పనులను లాంచనంగా ప్రారంభించారు. ముందుగా ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో మార్కాపురం సమన్వయకర్త, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యక్కలి శేషగిరిరావు, ఈఓ శ్రీనివాసరావు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, జి.శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ కె.నరసింహరావు, గూడూరి వినోద్, కొత్తపులి బ్రహ్మారెడ్డి, దోర్నాల నారాయణరెడ్డి, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పొన్నపాటి శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అన్నా, అధికారులు, ధర్మకర్తలు

మార్కాపురం టౌన్: మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శివాలయంకు వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా రాంబాబు అన్నారు. గురువారం భ్రమరాంబసమేత మార్కండేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే రాంబాబు నివాసంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈఓ చెన్నకేశవరెడ్డి, ఆలయ చైర్మన్ కేశవశర్మ, శ్రీశైల ట్రస్టు బోర్డు మెంబర్ డాక్టర్ కనకదుర్గ, శేషగిరి, అర్చకులు వరుణ్‌తేజ, ఆంజనేయశర్మ, ధర్మకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ



తాడివారిపల్లిలో మహిళ మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తర్లుపాడు: మండలంలోని తాడివారిపల్లికి చెందిన కోలా మరియమ్మ(30) అనారోగ్యంతో గురువారం ఉదయం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ కందుల సుజాత, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు అందించిన 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మరియమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ జాన్‌రత్నం, శివన్నారాయణ రెడ్డి, వైస్ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, పార్టీ నాయకులు రామాంజనేయరెడ్డి, సుబ్బారెడ్డి, పెద్దబాబు, చిన్నపోలు, రత్తయ్య పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం



పిల్లలకు నగదు పంపిణీ చేస్తున్న బలిజ సేవా సంఘ నాయకులు

బేస్తవారిపేట: మండలంలోని జేబీకే పురంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ముగ్గురు పిల్లలకు శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో సేకరించిన నగదును గురువారం పంపిణీ చేశారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక, రూ.45 వేల నగదును పిల్లలకు అందచేశారు. ఆ సంఘం అధ్యక్షుడు కాసుల పాండు, కార్యదర్శి ఆకుల చక్రపాణి, కోశాధికారి తోట కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరామ క్షేత్రాన్ని పరిశీలించిన బీసీ కమిషన్ సభ్యులు

పొదిలి: స్థానిక విశ్వబ్రాహ్మణ ఆరామ క్షేత్రం స్థలాన్ని ఏపీ బీసీ కమిషన్ సభ్యులు కుందుర్తి గురవాచారి గురువారం పరిశీలించారు. జిల్లా పర్యటనలో భాగంగా వచ్చిన గురవాచారికి స్థానిక విశ్వబ్రాహ్మణులు క్షేత్రం పరిస్థితిపై వినతిపత్రం అందించారు. క్షేత్ర స్థలంలో నిర్మించిన భవనాన్ని అధికారులు కూల్చివేశారని, న్యాయం చేయాలని వారు గురవాచారికి విన్నవించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. అనంతరం ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసరావు, స్థానిక సంఘం నాయకులు శామంతపూడి నాగేశ్వరరావు, యద్దనపూడి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
భారత ప్రభుత్వము, ఆర్థిక మంత్రిత్వ శాఖ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (బ్యాంకింగ్ విభాగం)
31-31-21, గ్రౌండ్ & 1వ అంతస్తు, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020, ఎ.పి.
ఫోన్: 0891-2957045, ఇ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com
R.P. No.562 of 2019 in OA No.58 of 2018
విషయం: ఇ-వేలం అమ్మకం వాయిదా ప్రకటన
10.01.2024 తేదీతో జారీచేసిన సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకపు నోటీసు ప్రకారం https://www.bankeauctions.com వెబ్‌సైట్‌లో 01.03.2024న తేదీన జరుపబడునని ... 15.03.2024 నకు వాయిదా వేయడమైనది. ... 13.03.2024 మరియు ... 14.03.2024. ...
విశాఖపట్నం వద్ద తేది. 29-02-2024 న జారీచేయడమైనది
రికవరీ ఆఫీసర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కందుకూరు - 2 బ్రాంచ్ (03041)
ఫోన్ నెం.08598-223542 ఇ-మెయిల్: ubin0803049@unionbankofindia.bank
ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI ACT, 2002) లోని యాక్ట్ 54 ఆఫ్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన
డిమాండ్ నోటీసు
తేది: 29.02.2024
ప్రదేశం: కందుకూరు
అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు-2 బ్రాంచ్